ప్రకాశం జిల్లా తేది:19.07.2024

ఒంగోలు ఉమెన్ పోలీస్ స్టేషన్ మరియు ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు

పెండింగ్ కేసులపై అధిక దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలి: జిల్లా ఎస్పీ గారు

కేసుల దర్యాప్తులో ప్రత్యేక టీంలుగా ఏర్పడి ఛేదించాలి మహిళల భద్రతకు స్టేషన్ పనితీరును మరింత మెరుగుపరుస్తాం: జిల్లా ఎస్పీ గారు

ఒంగోలులో ఉన్న ఉమెన్ పోలీస్ స్టేషన్ మరియు ఒంగోలు టూ టౌన్ పోలీసు స్టేషన్ లను ప్రకాశం జిల్లా ఎస్పీ గారు సందర్శించారు. పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో పలు రికార్డులను, పిర్యాదులు, రిసెప్షన్ బుక్, జనరల్ డైరీ మరియు పలు రిజిస్టర్ లను పరిశీలించారు.

అనంతరం పోలీస్ స్టేషన్ లలోని గదులు, చుట్టు ఉన్న పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో మ్యాన్ పవర్ అవసరతను, మౌలిక సదుపాయాల ఏర్పాట్లు మరియు ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకొని పలు సూచనలు తెలియచేసినారు. పోలీస్ స్టేషన్ లోనే ఉన్న పిర్యాదుధారులతో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి వారి యొక్క సమస్యను అడిగి తెలుసుకొని వారి యొక్క సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.

పోలీస్ స్టేషన్ లో నమోదైన వివిధ కేసులను సమీక్షించి ఆయా కేసుల నమోదు, దర్యాప్తు మరియు పెండింగ్ కేసుల గురించి ఆరా తీశారు. దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి గురించి మరియు తదితర విషయాలు గురించి అడిగి తెలుసుకొని, పెండింగ్ కేసులపై దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, నేర దర్యాప్తులో ప్రత్యేక టీంలుగా ఏర్పడి కేసులను ఛేదించాలన్నారు. గంజాయి మరియు మాదక ద్రవ్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, నేరాలు కట్టడి చేయాలన్నారు.

స్టేషన్ కు వచ్చే మహిళా ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోవాలని, అంకితభావంతో, మానవతాదృక్పదంతో పనిచేయాలని, పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మహిళల భద్రత, రక్షణ కోసం పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు మహిళా పోలీస్ లు అహర్నిశలు పనిచేయాలని సూచించారు.

స్టేషన్ లో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ గారు సూచించారు.








II TOWN POLICE
19/07/24 13:21:52.88

